

ట్రాఫిక్ ఆంక్షలను సూచించే మ్యాప్

బతుకమ్మ కార్నివాల్ సందర్భంగా..

అప్పర్ ట్యాంక్‌బండ్‌పై ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే బతుకమ్మ కార్నివాల్ సందర్భంగా శనివారం అప్పర్ ట్యాంక్‌బండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని జాయింట్ సీపీ జోయల్ డేవిస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఆంక్షలు శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అమలులో ఉంటాయన్నారు. తెలుగుతల్లి జంక్షన్, కర్బలా మైదాన్ వైపు నుంచి వచ్చే వాహనాలను ట్యాంక్‌బండ్‌పైకి అనుమతించరు. ఇక్బాల్ మినార్ వైపు నుంచి వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లైఓవర్, కట్టమైసమ్మ టెంపుల్ వైపునకు పంపుతారు. వీవీ స్టాచ్యూ వైపు నుంచి వచ్చే వాహనాలను నెక్లెస్ రోటరీ, ఐమాక్స్ వైపునకు పంపుతారు. నల్లగుట్ట జంక్షన్ నుంచి వచ్చే వాహనాలను రాణిగంజ్, నెక్లెస్‌రోడ్ వైపునకు పంపుతారు. లిబర్టీ వైపు నుంచి వచ్చే వాహనాలను అంబేడ్కర్ విగ్రహం నుంచి తెలుగుతల్లి ఫ్లైఓవర్ వైపునకు పంపుతారు. సికింద్రాబాద్ వైపునుంచి వచ్చే వాహనాలను కర్బలా మైదాన్, బైబిల్ హౌస్ వైపునకు పంపుతారు. ముషీరాబాద్, కవాడిగూడ వైపు నుంచి వచ్చే వాహనాలను డీబీఆర్ మిల్స్, ధోబీఘాట్‌వైపునకు పంపుతారు. సికింద్రాబాద్ నుంచి ఎంజీబీఎస్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులను స్వీకార్ ఉపకార్, వైఎంసీఏ, సంగీత్, మెట్టుగూడ, తార్నాక, నల్లకుంట, ఫీవర్ ఆస్పత్రి, బర్కత్‌పురా, నింబోలి అడ్డా మీదుగా పంపుతారు. సిటీ బస్సులను కర్బలా మైదాన్, బైబిల్‌హౌస్, కవాడిగూడ క్రాస్‌రోడ్స్ వైపునకు మళ్లిస్తారు. ఆయా రూట్లలో ప్రయాణించే వాహనదారులు ఈ ఆంక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని జాయింట్ సీపీ జోయల్ డేవిస్ సూచించారు.



మాట్లాడుతున్న మధుసూదనాచారి, జనార్దనమూర్తి తదితరులు

సాహితీ వృక్షం జాషువా: ఎమ్మెల్సీ మధుసూదనాచారి

చిక్కడపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జాషువా గొప్ప కావ్యాలను రాసి విశ్వనాథ సత్యనారాయణ వంటి దిగ్గజ పండితులతో సమంగా నిలిచారని ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. త్యాగరాయగానసభలో శుక్రవారం ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా 'గుర్రం జాషువా యాది'లో పేరిట సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధుసూదనాచారి మాట్లాడుతూ, జాషువా కేవలం దళితులకోసం సాహితీసృష్టి చేయలేదన్నారు. ఆయన కవిత్వం మానవీయతకు దర్పణం అన్నారు. ఆయన రచించిన గబ్బిలం కావ్యం దళితుల ఆవేదన, ఆక్రోశం తెలియజేస్తుందన్నారు. తిరుపతి వెంకటకవులలో ఒకరైన చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిచే కాలికి గండపెండేరం సత్కారం పొందిన మహాసాహితీ వృక్షం జాషువా అన్నారు.

బాపూజీకి భారతరత్న ప్రకటించాలి : దేవదాసు

చిక్కడపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు, నాటి నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించి పోరాడిన తెలంగాణ ధీశాలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ప్రకటించాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు చిక్కా దేవదాసు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం తన మంత్రిపదవికి రాజీనామా చేసి ఎన్నో అవకాశాలు వచ్చినా పదవులను చేపట్టకుండా పోరాడిన ఏకైక వ్యక్తి బాపూజీ అన్నారు.



పురస్కారాలు, సత్కారం పొందినవారితో ఆచార్య మసన చెన్నప్ప

ఆధ్యాత్మికతను సంతరించుకున్న పండుగ.. దసరా

చిక్కడపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికతను సంతరించుకున్న పండుగ దసరా అని, దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఎంతో పవిత్రమైనవని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆచార్య మసన చెన్నప్ప అన్నారు. తెలుగు భాషా చైతన్య సమితి, నక్కవెంకటమ్మయాదవ్, నక్కయాదగిరిస్వామియాదవ్, ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం త్యాగరాయగానసభలో దసరా సమ్మేళనం, ఆధ్యాత్మిక ప్రసంగాలు, దసరా పురస్కారాల ప్రదానం కార్యక్రమాలు నిర్వాహకుడు ప్రముఖ కవి బడేసాబ్ పర్యవేక్షణలో జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ కవి రామకృష్ణ చంద్రమౌళి, తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి నామోజు బాలాచారి, నక్క శ్రీనివాస్‌యాదవ్, అంజనీకుమారి, పాలడుగు సరోజినీదేవి, గజవల్లి సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అంధ విద్యార్థి బ్యాగ్‌ను తస్కరించిన దొంగలు

బర్కత్‌పుర, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైలులో ప్రయాణిస్తున్న అంధ విద్యార్థి బ్యాగ్‌ను దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మవరానికి చెందిన మహేష్ రెడ్డి (17) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అనంతపురంలో కాచిగూడకు రావడానికి మైసూర్ ఎక్స్‌ప్రెస్ ఎక్కాడు. డోన్ వద్ద అతని బ్యాగును దొంగలు తస్కరించారు. ఆ బ్యాగులో సెల్‌ఫోన్, టెన్త్ మెమో, రైల్వేపాస్ ఉన్నాయి. శుక్రవారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని విచారణ నిమిత్తం కర్నూల్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.

అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి : కాలేరు

అంబర్‌పేట, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : అంబర్‌పేట డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. రాజయ్యగల్లీలో రూ. 5.50 లక్షలతో చేపట్టిన సీవరేజీ పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తి చేయాలన్నారు.

'వర్షానికి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపడతాం'

రాంనగర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గణేష్‌నగర్‌లో వర్షానికి దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపడతామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం కురిసిన వర్షానికి గణేష్‌నగర్‌లో రోడ్లను ఎమ్మెల్యే పరిశీలించి మాట్లాడారు. వర్షాల కురుస్తున్న రోడ్లకు మరమ్మతులు చేపట్టేందుకు తగిన బడ్జెట్‌ను జీహెచ్‌ఎంసీ వెంటనే విడుదల చేయాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బర్కత్‌పుర, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి అన్నారు. శుక్రవారం కర్ణాటక శిక్షణా సమితి ఆధ్వర్యంలో నృపతుంగా పాఠశాలలో స్వశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం నిర్వహించారు.




కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి మాతాజాగరన్ పూజకు రావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు జమాల్‌పురి - ముషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)



రాంనగర్‌లో చైతన్యయూత్ అసోసియేషన్ అమ్మవారు



గోల్నాక: మైసమ్మ ఆలయంలో నోట్ల కట్టలతో..



ముషీరాబాద్: అడివిలో వెలసిన దుర్గామాతగా..



అంబర్‌పేట: పటేల్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, తదితరులు



కవాడిగూడ గండిమైసమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్

భక్తి శ్రద్ధలతో దేవీ నవరాత్రి ఉత్సవాలు

ఐదవరోజు మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు



ముషీరాబాద్: జెమినీ కాలనీలో దుర్గామాతకు పూజలు చేస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, నాయకులు



అంబర్‌పేట ఆలయంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్, ఆలయ కమిటీ ప్రతినిధులు



అంబర్‌పేటలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్ తదితరులు



అంబర్‌పేట: ప్రేమ్‌నగర్‌లో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నేతలు



చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లో పూజలు చేస్తున్న బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్



బాగ్‌అంబర్‌పేట: హోమంలో పాల్గొన్న బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి దంపతులు



ముషీరాబాద్‌లో దుర్గామాతకు పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఎడ్ల భాగ్యలక్ష్మి హరిబాబు యాదవ్, మహిళలు



గోల్నాక శాంతినగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య

బతుకమ్మ వేడుకలు విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నవీన్‌కుమార్

చిక్కడపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 28న డివిజన్‌లో నిర్వహించే బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వి.నవీన్‌కుమార్ పిలుపునిచ్చారు. కార్పొరేటర్ కార్యాలయంలో శుక్రవారం బతుకమ్మ వేడుకల సన్నాహక సమావేశం జరిగింది. నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఉత్సవాలు పెద్దఎత్తున నిర్వహించేందుకు కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ సన్నాహాలు చేస్తున్నారని డివిజన్ మహిళలు ఉత్సవంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అంబర్‌పేట ప్లేగ్రౌండ్‌లో ఉత్సవాలు : కార్పొరేటర్ అమృత

నల్లకుంట, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నేతృత్వంలో యేటా దసరా పురస్కరించుకుని అంబర్‌పేట ప్లేగ్రౌండ్‌లో పెద్దఎత్తున బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని నల్లకుంట కార్పొరేటర్ యాకర అమృత అన్నారు. ఆమె మాట్లాడుతూ, ఈ నెల 29న బీజేపీ ఆధ్వర్యంలో జరిగే బతుకమ్మ వేడుకలకు నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్ల నుంచి మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



రాంనగర్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు



ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండగ పోస్టర్ ఆవిష్కరణ



మూసారాంబాగ్ బ్రిడ్జిపై భారీకేడ్లను ఏర్పాటు చేసిన అధికారులు

అంబర్‌పేట, సెప్టెంబరు 26 ఆంధ్రజ్యోతి: నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఉస్మాన్‌సాగర్ గేట్ తెరవడంతో దిగువప్రాంతాలకు వరదనీరు పోటెత్తింది. దీంతో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వర్షంనీరు ప్రవహిస్తుండడంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు, అంబర్‌పేట రెవెన్యూ సిబ్బంది రాకపోకలను నిలిపివేశారు. ఈ మేరకు బ్రిడ్జిపై భారీకేడ్లను ఏర్పాటు చేశారు. గోల్నాక కొత్త బ్రిడ్జి మీదుగా దిల్‌సుఖ్‌నగర్ వైపు రాకపోకలను మళ్లించారు.

దొంగ సభ్యత్వాలతో గెలిచేందుకు కుట్ర

- సినీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికలు వాయిదా వేయాలి
- తెలంగాణ సినిమా వేదిక సభ్యులు

చిక్కడపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దొంగ సభ్యత్వాలతో తెలుగు సినీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్‌లో ఎన్నికల్లో గెలిచేందుకు కొందరు పన్నుతున్న కుట్రలను అడ్డుకుని ఈనెల 28న జరుగనున్న ఎన్నికలను వాయిదా వేయాలని తెలంగాణ సినిమా వేదిక సభ్యులు కోరారు. ఈ మేరకు సినిమా వేదిక సభ్యులు పలువురు శుక్రవారం రాష్ట్ర కార్మికశాఖ అదనపు కమిషనర్ డా. ఇ. గంగాధర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సినిమా వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు, సలహాదారు తుమ్మల ప్రపుల్‌రాంరెడ్డి, అధ్యక్షులు లారా, కార్యదర్శి మోహన్ బైరాగిలు మాట్లాడుతూ తెలుగు డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్‌లో వెల్లంకి శ్రీనివాస్, కెడి రాజు, నర్సింహారెడ్డి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. ఈ ముగ్గురు సభ్యత్వం పేరిట సేకరించిన డబ్బుల లెక్కలు తేలిన తర్వాత, దొంగ సభ్యత్వాలను తొలగించిన పిదప ఎన్నికలు నిర్వహించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కార్మికశాఖ అదనపు కమిషనర్ గంగాధర్‌ను కోరినట్లు వివరించారు. గత పది సంవత్సరాలుగా యూనియన్‌లో సభ్యత్వాల డబ్బు ఎంత వచ్చింది. రెన్యూవల్స్ డబ్బులు వాటి వివరాలు, వసూళ్లు చేసినవి ఎంత, వాటి వివరాలు ఇప్పటికి చెప్పడంలేదన్నారు. తమ వెనుక గంజాయి బ్యాచ్ ఉందని బెదిరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కెసిఎస్ ప్రసాద్, శంకర్, గోవింద్‌రాజు, సుజి, రవి, అజయ్‌కుమార్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



కార్మికశాఖ అదనపు కమిషనర్ గంగాధర్‌కి వినతి పత్రం సమర్పిస్తున్న ప్రపుల్ రాంరెడ్డి, తదితరులు



లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే ముఠాగోపాల్



ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీ లక్ష్మణ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్



ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ రమణ, కార్పొరేటర్లు అమృత, కన్నె ఉమాదేవి

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



రాంనగర్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తదితరులు



ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్ తదితరులు



రాంనగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రేషం మల్లేష్, సిరిగిరి శ్యామ్ తదితరులు



దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో వల్లభనేని ప్రసాద్, తదితరులు

జీవో జారీతో ఆర్.కృష్ణయ్య హర్షం

రాంనగర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్రప్రభుత్వం జీవో 9ని జారీ చేయడం అభినందనీయమని ఇది బీసీ విజయం అని ఎంపీ ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి బీసీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీరిజర్వేషన్లు పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేయడంవల్ల ప్రభుత్వం స్పందించి జీవో 9 జారీ చేయడానికి ముందుకు వచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్ డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ జి. నాగేశ్వరరావు తెలిపారు. ఆజామాబాద్ ఈఈ, రాంనగర్, నల్లకుంట పరిధిలో ఉదయం 10 నుంచి 10.30 గంటలవరకు, వైఎంసిఏ పరిధిలో 11నుంచి 11.30వరకు, పార్శిగుట్ట పరిధిలో 11 నుంచి మధ్యాహ్నం 1, ఉస్మానియా ఫీడర్ పరిధిలో 12నుంచి 12.30 బతుకమ్మకుంట పరిధిలో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5 వరకు, హర్రాజ్‌పెంట పరిధిలో 5నుంచి రాత్రి 7 గంటలవరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

తవ్వి వదిలివేసిన రోడ్డును పూర్తిచేయాలి

హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ

రాంనగర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాంనగర్ డివిజన్ చిక్కడపల్లి సోప్ ఫ్యాక్టరీ వీధిలో నూతన రోడ్డు నిర్మాణం కోసం రోడ్డును తవ్వి వదిలివేసిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీకి హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసిందని హైకోర్టు న్యాయవాది కందూరి కౌశిక్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు.. సోప్ ఫ్యాక్టరీ వీధిలో నూతన రోడ్డు నిర్మాణానికి గత 20 రోజుల క్రితం రోడ్డును జీహెచ్‌ఎంసీ ముషీరాబాద్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్‌ను అలాట్ చేసి తవ్వించారు. రోడ్డు తవ్వి 20 రోజులైనా తవ్విన మట్టి తొలగించకపోవడం, రోడ్డు వేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని హైకోర్టు డబ్ల్యూపీ నెంబర్ 29333 రిట్‌దాఖలు చేసినట్లు తెలిపారు. దీంతో హైకోర్టు స్పందించి వెంటనే తవ్విన రోడ్డులో మట్టి తొలగించి నూతన రోడ్డు వేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్, ముషీరాబాద్ సర్కిల్ డీఎంసీలకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. జీహెచ్‌ఎంసీ తరఫు న్యాయవాది తమకు సమయం కావాలని కోరినప్పటికీ న్యాయస్థానం ఆ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోకుండా రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని కోర్టు ఆదేశించిందని తెలిపారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం పట్ల సోప్ ఫ్యాక్టరీ వీధి వాసులు కందూరి కృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



చిక్కడపల్లి స్ట్రీట్ 10లో కాంట్రాక్టర్ తవ్వి వదిలివేసిన రోడ్డు